# 122. (246)

"యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరిదేనియందును అతిశయించుట
నాకు  దూరమగును గాక" గలతీ 6:14.

1. దూరపు కొండపై శ్రమలకు గుర్తగు క్రూరపు సిలువయే కనబడె
పాప లోకమునకై ప్రాణము నొసగిన ప్రభుని సిలువను ప్రేమింతున్

పల్లవి: ప్రియుని సిలువను ప్రేమింతున్ ప్రాణమున్నంత వరకును
హత్తుకొనెదను సిలువను నిత్య కిరీటము పొందెదన్

2. లోకులు హేళన చేసిన సిలువ   నాకెంతో అమూల్యమైనది
కల్వరిగిరికి సిలువను మోయను క్రీస్తు మహిమను విడిచెను ॥ప్రియుని॥

3. రక్తశిక్తమైన కల్వరి సిలువలో   సౌందర్యంబును నే గాంచితిని
నన్ను క్షమించను పెన్నుగ యేసుడు ఎన్నదగిన శ్రమ పొందెను ॥ప్రియుని॥

4. వందనస్తుడను యేసుని సిలువకు నిందను ఈ భువిన్ భరింతు
పరమగృహమునకు పిలిచెడు దినమున ప్రభుని మహిమను పొందెద ॥ప్రియుని॥